రంజిత్‌రెడ్డి విజయం తథ్యం: దేప

ఎల్‌బీనగర్, మే 11(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి విజయం తథ్యమని టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్‌ఎస్, బీజేపీ, టీడీపీ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. మే 13న జరుగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్‌కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, అక్బర్, హైమద్ పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులకు కండువాలు కప్పి స్వాగతం పలుకుతున్న దేప భాస్కర్‌రెడ్డి

గుర్రంగూడలో చిగిరింత ప్రచారం..

సరూర్‌నగర్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతోనే అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటేస్తే వృథాయేనని బడంగ్‌పేట్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి అన్నారు. శనివారం గుర్రంగూడలోని గడ్డం ఎన్‌క్లేవ్‌లో యూత్ కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాతే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయని అన్నారు. చేవెళ్లలో రంజిత్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, ఐలమ్మ, వెంకట్‌గౌడ్, లక్ష్మీనరసమ్మ, విఘ్నేశ్‌రెడ్డి, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


గుర్రంగూడ గడ్డం ఎన్‌క్లేవ్‌లో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారంలో నర్సింహారెడ్డి తదితరులు

ఎంఐఎం నాయకుల ప్రచారం

రాజేంద్రనగర్: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం మైలార్‌దేవుపల్లి, రాజేంద్రనగర్ డివిజన్‌ల పరిధిలో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీలు నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్‌లో జరిగిన ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి పాల్గొన్నారు. రాజేంద్రనగర్, బుద్వేల్, ఉప్పర్‌పల్లి, శివరాంపల్లి, ఎర్రబోడ ప్రాంతాలలో బైక్ ర్యాలీ జరిగింది. ర్యాలీలో రాజేంద్రనగర్ డివిజన్ ఎన్నికల కోఆర్డినేటర్ పలుగుచెరువు మహేశ్, డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్‌రెడ్డి, పి.ఉమా మహేశ్వరీ, దుంబాల ఝాన్సీరెడ్డి, కోరని బాల్‌రాజ్, కోరని శ్యాం, నాయకులు పాల్గొన్నారు.

మైలార్‌దేవుపల్లి డివిజన్‌లో..

మైలార్‌దేవుపల్లి, దుర్గానగర్, కాటేదాన్, లక్ష్మిగూడ, వాంబేకాలనీ, పద్మశాలీపురం, టీఎన్‌జీవోస్ కాలనీ, మధుబన్‌కాలనీ, నేతాజీనగర్, గగన్‌పహాడ్ బస్తీలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గంలో చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ర్యాలీలో మైలార్‌దేవుపల్లి కాంగ్రెస్ ఎన్నికల కోఆర్డినేటర్ సామ ఇంద్రపాల్‌రెడ్డి, అధ్యక్షుడు ఎస్.ధనుంజయ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి, అడికె అర్జున్, వెంకటేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డి సోదరి ప్రచారం

పహాడీషరీఫ్: ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సోదరి రాజ్యలక్ష్మి కోరారు. శనివారం రంజిత్‌రెడ్డిని గెలిపించాలని జల్‌పల్లి మున్సిపాలిటీ, షాహీన్‌నగర్, సాధత్‌నగర్‌లలో మాజీ ఎంపీటీసీలు రాజేశ్, మహ్మద్ అబ్దుల్ రవూఫ్ తదితరులతో కలిసి ప్రచారం చేశారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాంకాలనీలో కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ జహంగీర్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, బుడమాల యాదగిరి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. వారి వెంట మస్నా రవికుమార్, బాబు నవీన్, నవాజ్, బాలాజీ, మల్లికార్జున్ యంజాల శ్రీను తదితరులు ఉన్నారు.

రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఎంఐఎం నాయకులు ఇంటింటి ప్రచారం

జలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట్, పాత గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో ఎంఐఎం నాయకులు రంజిత్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. చేవెళ్లలో అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మజ్లిస్ పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షుడు ఓమర్ తెలిపారు.


రాజేంద్రనగర్ డివిజన్‌లో బైక్ ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డి

కాసాని గెలిస్తేనే నియోజకవర్గంలో అభివృద్ధి

- ప్రచారంలో బీఆర్‌ఎస్ నేతలు సంరెడ్డి, అర్కల, అర్జున్

సరూర్‌నగర్, మే 11(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలిస్తేనే అభివృద్ధి వేగంగా, తొందరగా జరుగుతుందని.. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే సొంత లాభం కోసమే పని చేస్తారని కౌన్సిల్ బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్లు సూర్లగంటి అర్జున్, అర్కల భూపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నేత సంరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. చివరి రోజైన శనివారం వారు తమ డివిజన్ల పరిధిలోని కాలనీల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అల్మాస్‌గూడ 4వ డివిజన్‌లో వెంకట్‌రెడ్డి ప్రచారం చేయగా, జిల్లెలగూడ 2,19వ డివిజన్లలో మీర్‌పేట్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు కామేశ్‌రెడ్డి, బడంగ్‌పేట్ మునిసిపల్ ప్లే గ్రౌండ్‌లో కౌన్సిల్ బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీమంత్రి సబితారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు వంటేరు నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, జ్ఞానేశ్వర్ చారి, సంపెల్లి మహేందర్‌రావు పాల్గొన్నారు.


అల్మాస్‌గూడలో కాసానికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న సంరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు

కాసానికి క్రైస్తవ సంఘాల మద్దతు

- బాలాపూర్, మల్లాపూర్‌లలో ర్యాలీ

సరూర్‌నగర్ : చేవెళ్ల స్థానం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు క్రైస్తవ సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ ఎన్నికల్లో తాము కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్‌కే అండగా నిలుస్తామని సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. శనివారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్, మల్లాపూర్, బాలాజీ నగర్‌లలోని చర్చిలలో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, బీఆర్‌ఎస్‌కు మద్దతుగా నిలువనున్నట్లు ప్రకటించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవులకు కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలువగా, రేవంత్ ప్రభుత్వం అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నదని, పైగా ఆ పార్టీ బీజేపీతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నదని వారు ఆరోపించారు. క్రైస్తవ సంఘాల ప్రతినిధులు అనిల్ కొర్నెలీస్, ఆంద్రూస్, జేవియర్, లూథర్ మోజెస్, రెవరెండ్ స్వామిదాస్ పాల్గొన్నారు.


జిల్లెలగూడలో కాసానిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న భూపాల్‌రెడ్డి, కామేశ్‌రెడ్డి తదితరులు

ఎమ్మెల్యే గాంధీ భారీ బైక్ ర్యాలీ

మియాపూర్: చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకు మద్దతుగా హఫీజ్‌పేట డివిజన్, గచ్చిబౌలి, చందానగర్ డివిజన్‌లో శనివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పార్టీ నాయకులతో కలిసి భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ స్వయంగా బైక్ నడిపి కార్యకర్తల్లో జోష్ నింపారు. చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

వివేకానందనగర్‌కాలనీలో..

వివేకానందనగర్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌కు సంబంధించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సప్తగిరికాలనీలోని క్యాంపు కార్యాలయం వద్ద కార్పొరేటర్ మాధవరం రోజాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైకు ర్యాలీని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమైందని, తెలంగాణ ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపు ఉన్నారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు పాల్గొన్నారు.

గచ్చిబౌలి డివిజనలో బైక్‌ర్యాలీ

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నుంచి చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి శనివారం మాజీ కార్పొరేటర్ సాయిబాబా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాయదుర్గం, టెలికామ్‌నగర్, గచ్చిబౌలి, జీపీఆర్‌ఏ క్వార్టర్స్, గుల్‌మొహర్ పార్కు, నల్లగండ్ల, గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడ మీదుగా గచ్చిబౌలి డివిజన్లలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేటర్ నార్నె ఇంటింటి ప్రచారం

హైదర్‌నగర్ : హైదర్‌నగర్ డివిజన్ సాయి ప్రశాంత్‌నగర్ ఫేజ్-2, ఇందిరానగర్‌లో చేవెళ్ల బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి కారుగుర్తుపై ఓట్లు వేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్టీ నాయకులతో కలిసి బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

అవినీతి రహిత పాలనకు ఈటలను గెలిపించండి

- ఈటల రాజేందర్ సతీమణి జమున

వనస్థలిపురం, మే 11(ఆంధ్ర జ్యోతి): అవినీతి రహిత పాలన కోసం మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు శనివారం మన్సూరాబాద్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీకి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్ నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

ఈటలను గెలిపించాలి

చంపాపేట: ప్రజల కోసం నిత్యం తపించే నాయకుడు, ఉద్యమకారుడు మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కమలం పువ్వు గుర్తుకు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి ఈటల జమున ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంపాపేట డివిజన్ బైరామల్‌గూడలోని మహిళాభవన్‌లో ఆమె బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డితో కలిసి మహిళ ఓటర్లతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈటల రాజేందర్‌ను ఎంపీగా గెలిపిస్తే పీఎం మోదీ సహకారంతో కేంద్రం నుంచి అధికంగా నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు బీజేపీ నేతలు డివిజన్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, దశరథ్‌గౌడ్, సుంకరి రమేష్‌గౌడ్, కృష్ణగౌడ్, శ్రవణ్ కుమార్, బాలకృష్ణారెడ్డి, మల్లేష్‌గౌడ్, శ్రీకాంత్, సాయి, రజిత, కవిత పాల్గొన్నారు.


మహిళలతో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున

పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న జమున

హయత్‌నగర్: హయత్‌నగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి ఆలయం 5వ వార్షికోత్సవ కార్యక్రమానికి శనివారం మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లిని దర్శించుకుని జమున ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ భారీ బైక్‌ర్యాలీ

హయత్‌నగర్: హయత్‌నగర్‌లో శనివారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ర్యాలీ హయత్‌నగర్ నుంచి వర్డ్ అండ్ డీడ్, బంజారాకాలనీ, సీతారాంపురం, ఇన్సర్‌మేషన్‌కాలనీ, ముదిరాజ్‌కాలనీ, భాగ్యలత, ఓల్డ్ హయత్‌నగర్, మీదుగా వనస్థలిపురానికి చేరుకుంది. ఈ సందర్భంగా జమున మాట్లాడుతూ ఈటలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, జాంజ్యా నాయక్, బలరాం, శ్రీధర్‌రెడ్డి, యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో బైక్‌ర్యాలీ

వనస్థలిపురం: మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు శనివారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.


హయత్‌నగర్‌లో ర్యాలీలో కార్పొరేటర్

బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం : రాగిడి

- బైక్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే బీఎల్‌ఆర్, ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎల్‌ఆర్

రామంతాపూర్, మే 11 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన శనివారం రామంతాపూర్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన భారీ బైక్ ర్యాలీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా అడుగడుగునా ప్రజల నుంచి అపూర్వ ఆదరణ, స్పందన లభించిందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో అంకిత భావంతో కృషి చేశారని, మే 13న ఎన్నికలు ముగిసే వరకు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. వందలాది ద్విచక్ర వాహనాలతో నిర్వహించిన బైక్ ర్యాలీ బీఆర్‌ఎస్ శ్రేణులలో జోష్‌ను నింపింది. ర్యాలీలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాగిడి లక్ష్మారెడ్డి

గాంధీ గిరిజనబస్తీలో ఆర్‌ఎల్‌ఆర్ ప్రచారం

రామంతాపూర్ : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం రాగిడి లక్ష్మారెడ్డి, హబ్సిగూడలోని గాంధీ గిరిజన బస్తీలో నల్ల పోచమ్మ ఆలయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గడప గడపకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి బస్తీల్లో ప్రతి గడపక గడపకు వెళ్లి కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, కారు గుర్తుకే ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట: కారు గుర్తుకు ఓట్లేసి మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లోని బైరామల్‌గూడ, హస్తినాపురం డివిజన్‌లోని మల్లికార్జుననగర్‌కాలనీ, సాగర్‌ఎన్‌క్లేవ్, భూపేష్‌గుప్తానగర్‌కాలనీ, నందనవనంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే లక్ష్మారెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. చంపాపేట, హస్తినాపురం డివిజన్ల బీఆర్‌ఎస్ అధ్యక్షులు ముడుపు రాజ్‌కుమార్ రెడ్డి, ఆందోజు సత్యంచారి, మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, నాయకులు గజ్జెల మధుసూదన్‌రెడ్డి, అంజిరెడ్డి, గోగు శేఖర్‌రెడ్డి, నారగోని శ్రీనివాస్‌యాదవ్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఒవైసీకి మద్దతుగా ప్రచారం

చాదర్‌ఘాట్ : మలక్‌పేట నియోజకవర్గంలో హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా ఎమ్మెల్యే అహ్మద్ బలాల, చావునీ, అక్బర్‌బాగ్ కార్పొరేటర్లు సలాంషాహిద్‌మూన్, మిన్హాజుద్దీన్, ఎంఐఎం నాయకులు సైఫుద్దీన్‌షఫీ, షేక్ మోహీయుద్దీన్ అబ్రార్, సయ్యద్ అలీం శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

బూత్ కమిటీ సభ్యులు క్రమశిక్షణతో వ్యవహరించాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్/కొత్తపేట: ఓటింగ్ వేళ బూత్ కమిటీ సభ్యులు క్రమశిక్షణతో వ్యవహరించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో లింగోజిగూడ, హస్తినాపురం, చంపాపేట డివిజన్లు, కొత్తపేట ఈవెంట్ విల్లా ఫంక్షన్‌హాల్‌లో కొత్తపేట, చైతన్యపురి, నాగోల్, గడ్డిఅన్నారం డివిజన్ల బూత్ కమిటీ సభ్యుల సమావేశం శనివారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటింగ్ సమయంలో నిర్దేశిత బూత్‌లలో ఉండే వారు తమ విధులను సమయపాలన పాటిస్తూ ఉదయం నుంచి ఓటింగ్ ముగిసేదాకా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, గజ్జెల మధుసూదన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మశ్రీనివాస్‌నాయక్, సాగర్‌రెడ్డి, సంగీతా ప్రశాంత్‌గౌడ్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, సత్యంచారి, రాజిరెడ్డి, రాహుల్ గౌడ్, చిరంజీవి, రఘుమారెడ్డి, రాకేష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో 14ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌దే విజయం

- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

చంపాపేట, మే 11(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14స్థానాల్లో ఘనవిజయం సాధిస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని ధ్యానాంజనేయస్వామి సన్నిధిలో శనివారం వారు ప్రత్యేక పూజలు చేశా రు. కాంగ్రెస్ యువనేత రాహుల్‌గాంధీ రాయబరేలీలో విజ యం సాధించాలని, మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి విజయం సాధించాలని ప్రత్యే క పూజలు చేశారు. అనంతరం కర్మన్‌ఘాట్‌లోని ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి గత ఎంపీ ఎన్నికల్లో ఎల్‌బీనగర్‌లో 30వేల మెజార్టీ వచ్చిందని అన్నారు. ఈసారి అంతకంటే ఎక్కువ మెజార్టీ వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, కార్పొరేటర్లు సుజాతానాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సామ రమణారెడ్డి, లక్ష్మీప్రసన్న, వజీర్‌ప్రకాష్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు: డీసీపీ జానకి

చాదర్‌ఘాట్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరగనున్న పోలింగ్‌కు సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జోన్ డీసీపీ జానకి దరావత్ తెలిపారు. శనివారం చంపాపేటలోని ఫంక్షన్‌హాల్‌లో సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోని పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా 1700 మంది పోలీసులను మోహరిస్తున్నట్లు వివరించారు. సౌత్ ఈస్ట్ జోన్ పరిధిలోకి మలక్‌పేట, యాకుత్‌పుర, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగాను ఎల్‌బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని కొన్ని పోలింగ్ బూత్‌లు వస్తాయన్నారు. 737 పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసుల నిఘాతోపాటు 100 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలతోపాటు పరిసర ప్రాంతాల్లో 144వ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా 248 రౌడీషీటర్లను బైండోవర్ చేశామని డీసీపీ తెలిపారు. కార్యక్రమంలో జోన్ అదనపు డీసీపీ స్వామి, ఏసీపీలు శ్యాంసుందర్, వెంకన్ననాయక్, మహ్మద్ గౌస్, మనోజ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

మత్తుమందు తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

కొత్తపేట : నాగోల్ చౌరస్తా సమీపంలో మత్తు మందును అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఐ టి.శ్రీనివాస్ కథనం ప్రకారం.. శనివారం నాగోల్ పోలీసులు చౌరస్తాలో ఓ కారును తనిఖీ చేసి, 300 గ్రాముల నియంత్రిత మత్తుమందు(అల్ ప్రజోలం పౌడర్)ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు నాగోల్‌కు చెందిన బద్దం త్రిలోక్ ప్రసాద్‌గౌడ్(50), ఉప్పల్‌కు చెందిన వెంకట నారాయణగౌడ్(51)గా పోలీసులు గుర్తించారు. వీరివురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.